This Question Paper contains 8 Printed Pages.

**New Syllabus**

**22T**

# SOCIAL STUDIES, Paper - II

*(Telugu version)*

***Time : 2 hours 45 minutes]*** ***[Maximum Marks : 40***

**సాధారణ సూచనలు :**

(i) ఈ ప్రశ్నాపత్రంలో **4** విభాగాలు I, II, III, IV కలవు.

(ii) **అన్ని** ప్రశ్నలకు సమాధానాలు తప్పనిసరిగా రాయవలెను.

(iii) మీకివ్వబడిన **2**గం॥ **45** ని॥ల సమయంలో మొదటి **15** ని॥ల సమయం ప్రశ్నాపత్రం చదివి, దానిని అవగాహన చేసుకోవడానికి కేటాయించబడినది.

## విభాగము – I

*4×4=16*

**సూచనలు :**

(i) ఈ కింది **అన్ని** ప్రశ్నలకు సమాధానాలు రాయుము.

(ii) ప్రతి ప్రశ్నకు **నాలుగు** మార్కులు.

(iii) ప్రతి ప్రశ్న నుండి అంతర్గతంగా ఒక ప్రశ్నను ఎన్నుకొని సమాధానం రాయుము.

(iv) ప్రతి ప్రశ్నకు 8–10 వాక్యాలలో సమాధానం రాయుము.

**1.** రెండు ప్రపంచ యుద్ధాలకు దారి తీసిన కారణాలు ఏవి?

**(లేదా)**

సోవియట్ రష్యా (USSR) లో జోసెఫ్ స్టాలిన్ చేపట్టిన వ్యవసాయ రంగ సంస్కరణలు ఏవి?

2. అమెరికాలో తీవ్ర ఆర్థిక మాంద్యం యొక్క ప్రభావం ఏమిటి?

**(లేదా)**

అలీన ఉద్యమం (NAM) అనగా నేమి? దాని ప్రధాన లక్ష్యాలు ఏవి?

3. మీకీయబడిన ప్రపంచ పటం నందు క్రింది దేశాలను గుర్తించండి.

(A) చైనా

(B) జర్మనీ

(C) నైజీరియా

(D) రష్యా

**(లేదా)**

(A) ఇంగ్లాండ్

(B) వియత్నాం

(C) అమెరికా సంయుక్త రాష్ట్రాలు

(D) ఫ్రాన్స్

4. భారత దేశాన్ని లౌకిక రాజ్యం అని ఎలా అనవచ్చు?

**(లేదా)**

ప్రపంచ శాంతి స్థాపనలో ఐక్య రాజ్య సమితి (UNO) పాత్ర ఏమిటి?

## విభాగము - II

*6×2=12*

**సూచనలు :**

*(i)* **అన్ని** ప్రశ్నలకు సమాధానాలు రాయుము.

*(ii)* ప్రతి ప్రశ్నకు **2** మార్కులు.

*(iii)* ప్రతి ప్రశ్నకు 4 లేదా 5 వాక్యాలలో సమాధానం రాయుము.

**5.** ప్రచ్ఛన్న యుద్ధాన్ని ఎలా అర్థం చేసుకుంటావు?

**6.** కింది పేరాగ్రాఫ్‌ను చదివి భారతదేశ సామాజిక, ఆర్థిక రంగాలలో వచ్చిన మార్పులను విశ్లేషించండి.


భారతదేశ మంతటా భూసంస్కరణలు మనఃస్ఫూర్తిగా అమలు చేయలేదు. జమీందారీ వ్యవస్థను రద్దు చేశారు కానీ, భూమి లేని వాళ్ళకి భూపంపిణీ జరుగలేదు. గ్రామీణ ప్రాంతాల్లో ధనికులు, శక్తిమంతులు భూమిలోని అధిక భాగాలపై నియంత్రణ కొనసాగిస్తూనే ఉన్నారు. దళితులు ఇంకా భూమిహీనులుగానే ఉన్నారు. కాని వెట్టి చాకిరి నిర్మూలన, అంటరానితనం నిషేధం వల్ల ప్రయోజనం పొందారు.

**7.** కింది పేరాగ్రాఫ్ చదివి 'మహిళలకు ఓటు హక్కు లభించడం అనేది ఒక పెద్ద ముందడుగు' అని ఎలా సమర్థిస్తావో రాయుము.

ఓటు హక్కు వంటి రాజకీయ హక్కుల కోసం సుదీర్ఘ పోరాటం తర్వాత 1918లో బ్రిటీషు మహిళలకు ఓటు హక్కు లభించింది. ప్రపంచ యుద్ధాల మాదిరి దీర్ఘ కాలం పాటు జరిగే యుద్ధకాలంలో పారిశ్రామిక ఉత్పత్తి ఇతర సేవలు కొనసాగ వలసిన అవసరం ఉంది. మగవాళ్ళు యుద్ధభూమిలో ఉండటంతో ఫ్యాక్టరీలు, దుకాణాలు, కార్యాలయాలు, స్వచ్ఛంద సేవలు, ఆసుపత్రులు, పాఠశాలల వంటి వాటిలో మహిళలు పని చేయాల్సి వచ్చింది. సంపాదన పరులు కావటంతో పెరిగిన ఆత్మ విశ్వాసంతో జీవితంలోని అన్ని అంశాలలో మహిళలు సమానత్వాన్ని కోరసాగారు. ఆ దిశలో ఓటు హక్కు లభించడం అనేది ఒక పెద్ద ముందడుగు.

8. ఆయుధ పోటీకి సంబంధించిన బార్ గ్రాఫ్‌ను పరిశీలించి కింది ప్రశ్నకు సమాధానం రాయండి.

ఆయుధ పోటీ




- సైనిక ఖర్చులు 1900 నుండి 1914 వరకు ఎంత పెరిగింది?

9. సమాచార హక్కు చట్టం (RTI Act) ప్రజాస్వామ్య స్ఫూర్తిని తెలుపుతుందని నీవు ఎలా సమర్థిస్తావు?

10. భారత దేశంలోని అన్ని భాషలు సమాన హోదా కలిగి ఉన్నాయా? ప్రతిస్పందించండి.

## విభాగము - III

7×1=7

**సూచనలు :**


(i) **అన్ని** ప్రశ్నలకు సమాధానాలు రాయుము.

(ii) ప్రతి ప్రశ్నకు ఒక మార్కు.

(iii) ప్రతి ప్రశ్నకు 1–2 వాక్యాలలో సమాధానం రాయుము.

**11.** హిట్లర్ ప్రవేశపెట్టిన ఏవేని రెండు ఆర్థిక సంస్కరణలను రాయండి.

☐ ఈ కింది బార్ గ్రాఫ్ ఆధారంగా ప్రశ్నలు **12 నుండి 15** వరకు సమాధానం రాయుము.




**12.** 1951–1960 మధ్య కాలంలో ఎన్ని రాజ్యాంగ సవరణలు జరిగాయి?

**13.** ఏయే సంవత్సరాల మధ్య కాలంలో ఎక్కువ రాజ్యాంగ సవరణలు జరిగాయి?

**14.** ఏ దశాబ్దాలలో రాజ్యాంగ సవరణలు సమానంగా జరిగాయి?

**15.** 2013 వరకు జరిగిన మొత్తం రాజ్యాంగ సవరణలు ఎన్ని?

**16.** మీకీయబడిన భారతదేశ రాజకీయ పటం నందు ఏవేని రెండు ప్రాంతీయ పార్టీలు ప్రస్తుతం అధికారంలో గల రాష్ట్రాలను గుర్తించండి.

**17.** మీకీయబడిన భారతదేశ రాజకీయ పటంలో కింది సామాజిక ఉద్యమాలు జరిగిన ఏదేని ఒక్కొక్క రాష్ట్రాన్ని గుర్తించండి.

(A) నర్మదా బచావో ఆందోళన్

(B) చిప్కో ఉద్యమం

## విభాగము - IV

*10×½=5*

**సూచనలు :**

*(i)* **అన్ని** ప్రశ్నలకు సమాధానాలు రాయుము.

*(ii)* ప్రతి ప్రశ్నకు **4** సమాధానాలు ఇవ్వబడినాయి. సరియైన సమాధానాన్ని ఎన్నుకొని, ప్రశ్న సంఖ్యను మరియు సమాధానానికి సంబంధించిన ఆంగ్ల అక్షరాన్ని A/ B/ C/ D మీకివ్వబడిన జవాబు పత్రంలో రాయుము.

*(iii)* ప్రతి ప్రశ్నకు ½ మార్కు.

**18.** ఎరిక్ హబ్స్ బామ్ 20వ శతాబ్దాన్ని ఇలా వర్ణించాడు.

(A) తీవ్ర సంచలనాల యుగం

(B) ప్రజాస్వామ్య యుగం

(C) సిద్ధాంతాల యుగం

(D) మేధావుల యుగం

**19.** రెండవ ప్రపంచ యుద్ధానికి గల తక్షణ కారణం

(A) తీవ్ర జాతీయవాదం

(B) హిట్లర్ పోలెండ్‌పై దండెత్తడం

(C) సైనిక వాదం

(D) ఫెర్డినాండ్ మరియు సోఫియా మరణం

20. సమాచార హక్కు చట్టానికి సవరణలు ఎవరు చేస్తారు?

(A) పార్లమెంటు

(B) సుప్రీం కోర్టు

(C) ప్రధానమంత్రి

(D) రాష్ట్ర శాసనసభ

21. టెలికాం రంగ విప్లవాన్ని తీసుకు వచ్చిన వారు.

(A) ఇందిరా గాంధీ

(B) పి.వి. నరసింహారావు

(C) A.B. వాజ్‌పాయ్

(D) రాజీవ్ గాంధీ

22. దేశంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించినవారు.

(A) ఇందిరా గాంధీ

(B) మొరార్జి దేశాయి

(C) చరణ్ సింగ్

(D) బాబు జగ్జీవన్‌రామ్

23. మహ్మద్ అలీ జిన్నా క్రియాశీలకంగా పాల్గొన్న సంస్థ.

(A) భారత జాతీయ కాంగ్రెస్

(B) స్వరాజ్య పార్టీ

(C) ముస్లిం లీగ్

(D) రిపబ్లికన్ పార్టీ

24. 'చేయండి లేదా చావండి' అనే నినాదం దీనికి సంబంధించింది.

(A) సహాయ నిరాకరణ ఉద్యమం

(B) క్విట్ ఇండియా ఉద్యమం

(C) ఖిలాఫత్ ఉద్యమం

(D) శాసనోల్లంఘనోద్యమం

25. ఇండియా, చైనా మధ్య గల సరిహద్దు రేఖ.

(A) డ్యూరండ్ లైన్

(B) మక్ మోహన్ లైన్

(C) ఎవరెస్ట్ లైన్

(D) రెడ్‌క్లిఫ్ లైన్

26. క్రింది వారిలో కమ్యూనిజంతో ప్రేరణ పొందని వారు.

(A) M.N. రాయ్

(B) ఠాగూర్

(C) జవహర్ లాల్ నెహ్రూ

(D) సుభాష్ చంద్ర బోస్

27. బ్రిటన్‌కు వలస ప్రాంతం కాని దేశం.

(A) వియత్నాం

(B) ఇండియా

(C) నైజీరియా

(D) మయన్మార్

---